01 page 22_01 page 22.qxd 21-04-2026 PM 10:32 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
22 ఏప్రిల్ 2026 బుధవారం పేజీలు 4

ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు,ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని అందులో భాగంగానే వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం విడుదల చేస్తున్నారని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిజినవేముల, కొణిదేల గ్రామాలలో మంజూరు అయిన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు గొల్ల విజయ్‌కుమార్ రూ.55,285, బచ్చు హరికృష్ణ రూ.51,429, పోరెడ్డి సుధారాణి రూ.25,460, ఆవుల రాములమ్మ రూ.43,000, వరాల శ్రీనువాసులు రూ.51,867లను ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రవి యాదవ్, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్ మూర్తుజావలి, మల్లికార్జునరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, నవీన్, బాస్కర్‌రెడ్డి, రంగస్వామి, రాజు, మద్దిలేటి, ఆచారి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడువు ముగిసినా..
అవుట్‌సోర్సింగ్ ఏపిఆర్ఓ ఉద్యోగం..!

: వైసిపి పెద్దల సిపారస్సులతో ఉద్యోగం కైవసం..?

: పైరవీలతో విధుల్లో కొనసాగింపుకు సన్నాహాలు

శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్21,ప్రభాతవార్త :

శ్రీశైలదేవస్థానంలో అవుట్‌సోర్సింగ్ ఏపిఆర్ఓ ఉద్యోగం గడువు ముగిసినట్లు క్షేత్రంలో వైరల్‌గా మారింది.గత వైసిపి ప్రభుత్వ హాయంలో ప్రభుత్వంలోని కొందరు పెద్దల ప్రసన్నంతో,సిపారస్సులతో ఉద్యోగం కైవసం చేసుకున్నట్లు చర్చానీయాంశంగా మారింది. శ్రీశైల దేవస్థానంలో ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకానికి అప్పట్లో దేవదాయశాఖ నుండి ఎటువంటి పత్రిక నోటిఫికేషన్‌లు వెలువడకుండానే ఆస్థానం భర్తి చేసినట్లు దేవస్థానం ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. అప్పట్లోనే దేవదాయశాఖ ప్రధాన కార్యలయంలో కొందరి ఉద్యోగులను మచ్చిక చేసుకోని పైకం..?ముట్ట చెప్పడంతోనే పని సాగించారన్న ఆరోపణలు కూడా వినబడుచున్నాయి. పైకం..?ముట్టచెప్పి వచ్చాడా..? పలుకుబడి..? ఉపయోగించాడా..? తేర వేనుక ఇంకా ఏవరై చక్రం తిప్పారా..?అన్న విషయంపై కూడా క్షేత్రంలో గుసగుసలు వినబడుచున్నాయి.ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్ఓ ఉద్యోగం గడువు రెండు సంవత్సరాల కాలపరిమితి ముగిసింది.మరోమారు కొనసాగేందుకు ఆ వ్యక్తి పైరవీలతో,వలుకుబడితో,విధుల్లో కొనసాగేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.గత ప్రభుత్వ హాయంలో ఏపిఆర్ఓ ఉద్యోగం కొరకు చక్రం తిప్పి ఉద్యోగం పొందిన వ్యక్తి కొనసాగింపుకు కూడా విశ్వ ప్రయత్నలు చేస్తునట్లు విశ్వసనీయ సమాచారం.గడువు ముగిసిన కూడా నేనే ఏపిఆర్ఓను అన్నంత రీతిలో దేవస్థానంలో చలామణి అవుతున్నాడన్న ఆరోపణలు ఉద్యోగుల్లో ఊపందుకున్నాయి.కొనసాగింపునకు దేవస్థానం క్షేత్రపాలనాధికారికి ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగి తమ పలుకుబడిని ఉపయోగించి పలుమార్లు ఒత్తిళ్లును కూడా తీసుకోచ్చినట్లు ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.ఆవుట్‌సోర్సింగ్ ద్వారా నియామకం జరిగిన వక్తులను మరోమారు విధుల్లో కోనసాగించాలో లేదో అన్నది కూడా దేవదాయశాఖ ఉన్నాతాధికారులు నిగ్గు తెల్చాలి ్సఉంది.కొనసాగించాలా...? వద్దా...? అన్న విషయంపై దేవస్థానం పాలక మండలి,దేవస్థానం క్షేత్రపాలనాధికారి సమాలోచన చేసి విమర్శలకు తావులేకుండా నిర్ణయాలు తీసుకుంటే బాగుటుందని కొందరు ఉద్యోగులు కొరుతున్నారు.

అభివృద్ధికి నోచుకోని.. గిరిజన గ్రామాలు..!

- చెంచు గిరిజన ఇళ్ల నిర్మాణానికి అటవీశాఖ అధికారుల అడ్డంకులు
- చెంచుల రాజధాని పెచ్చెరువులో రోడ్లు ఇల్లు విద్యుత్ బస్సు సౌకర్యం లేక గిరిజన అవస్థలు
- 70 కుటుంబాలు పెచ్చెరువు చెంచుగూడెంలో జీవనం
- కోట్లాది రూపాయలు నిధులు కేటాయించినా.. వీరి జీవితాలు నేటికీ మారడం లేదు

ఆత్మకూరు ఏప్రిల్ 21, ప్రభాతవార్త :

నల్లమల్లలో అంతరించిపోతున్న చెంచు గిరిజన జాతిని కాపాడుకోవాల్సిన పరిస్థితి పాలకులకు అధికారులకు ఎంతైనా ఉంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ ఏజెన్సీ పరిధిలో డిప్యూటీ సీఎం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గ్రామీణ అభివృద్ధి శాఖ అటవీ శాఖ మంత్రులుగా ఉంటూ ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పాటుపడుతున్న విషయం అందరికీ తెలిసిందే రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో నల్లమల్ల చెంచు గిరిజనుల అభివృద్ధి సంక్షేమం విద్య వైద్యం తోపాటు రవాణా విద్యుత్ సౌంతగూడు ప్రభుత్వ అమలు చేసే సౌంతింటి కల తోపాటు పలు సౌకర్యాలు, లేక చీకట్లోనే, చెంచు గిరిజనుల జీవిత చరిత్ర, గిరిజన గుడేల మౌలిక సదుపాయాల పై పాఠకులకు ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

నల్లమల్లలో నివసించే చెంచు గిరిజనులకు ఒకప్పుడు చెంచుల పరిపాలన అధికార రాజధానిగా పెచ్చెరువు చెంచుగూడెం అని నల్లమల చెంచులు కథలు కథలుగా చెప్పుకుంటారు ఈ రాజధానిలో 1867లో ఆసుపత్రి అదే సంవత్సరంలో ఆశ్రమ పాఠశాలలో 1937లో పరిపాలన భవనాలు ఉంటూ పెచ్చెరువు రాజధాని కళకళలాడుతు ఉండేది ప్రభుత్వాలు పాలకులు మారుతున్న నేపథ్యంలో చెంచుల జాతి వారి జీవితాలు నేటికీ అభివృద్ధి చెందడం లేదు పచ్చని అడవిలో అనాగరికత నుంచి ఇప్పుడిప్పుడే అభివృద్ధి స్వచ్ఛమైన జీవితం అనుభవించే చెంచు గిరిజన జాతి అభివృద్ధి నేటికీ ప్రశ్నార్థకంగానే మారింది..

• వివరాలు 2లో

కౌతాళం మండలానికి..
జల జీవన్ మిషన్ దూరం..!

: తాగునీటి సమస్యలతో.. ప్రజల ఆందోళన

కౌతాళం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

కౌతాళం మండల కేంద్రమైన మరియు పల్లెలో కూడా చాలా చోట్ల అమలు కావడం లేదు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ (జె జె ఎం) పథకం కౌతాళం మండలానికి మంజూరు కాకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో 2019 కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ, కౌతాళం మండలం మాత్రం దీనికి దూరంగా ఉండటం గమనార్హం. జిల్లాలోని పలు మండలాల్లో ఇప్పటికే జల జీవన్ మిషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కానీ కౌతాళం మండలాన్ని పక్కన పెట్టడం వల్ల గ్రామాల్లో తాగునీటి సమస్యలు రోజు రోజుకు మరింత తీవ్రమవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇప్పుడు వేసవి కాలంలో నీటి కొరత అధికమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కౌతాళం మండలానికి సంబంధించి ప్రతిపాదనలు పంపించినప్పటికీ, పై అధికారుల నుంచి ఇంకా ఆమోదం రావాల్సి ఉందని సమాచారం. ఈ ఆలస్యం కారణంగా పథకం అమలు నిలిచిపోయిందని తెలుస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పథకం అమలు జరగకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కౌతాళం మండలానికి జల జీవన్ మిషన్ పథకాన్ని మంజూరు చేయాలని, సమస్యను అధికారులు గుర్తించి పథకాన్ని అమలు చేయాలని కౌతాళం మండల ప్రజలు కోరుకుంటున్నారు

మహిళలతో కలిసి.. ఖాళీ బిందెలతో ఎమ్మెల్యే నిరసన

ఆలూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

నియోజక వర్గంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కారించాలని మహిళలతో కలిసి ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మంగళవారం ప్రభుత్వ వసతి గృహం నుండి పట్టణంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పట్టణంలో గత 30 రోజులుగా త్రాగు నీళ్లు రావడం లేదని దీనిపై అనేక సార్లు ఆర్ధభ్ూాఎస్ అధికారులకు ప్రజలు విన్నవించిన పట్టించు కోవడంలేదన్నారు. నిరసన సంధర్భంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగి ఎక్కడి వాహానాలు అక్కడే నిలచి ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్ధభ్ూాఎస్ డిఈ మల్లికార్జున అక్కడికి చేరుకొని 1975 జనాభా ప్రకారం టీబి డ్యామ్ ద్వారా వచ్చే నీటిని అందిస్తున్నామని, కానీ నేడు జనాభా పెరగడంతో నీరు తగినంత అంధించలేక పోతున్నామని, జల్ జీ వన్ పథకం కింద కొత్త ప్రాజెక్టు మంజూరు అవుతుందని తెలిపారు. దీంతో ఏదిఏమైన పట్టణంలో ప్రజలకు 10 రోజులకు ఒకసారి అయిన నీటిని వదలాల ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, బాస్కర్‌నాయుడు, ఎస్కెగిరి, రాజు, సోము, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

వెంగల్ రెడ్డి ని పరామర్శించిన.. మాజీ మంత్రి బుగ్గన

డోన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

డోన్ పట్టణంలోని 32 వ వార్డు ఇన్చార్జ్ వెంగల్ రెడ్డిని మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెంగల్ రెడ్డి స్వగృహానికి చేరుకొని పరామర్శించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంగల్ రెడ్డి వైసీపీ పార్టీలో 32 వ వార్డులో చాలా మరుకుగా ఉన్న వ్యక్తి అయితే ఇటీవల కాలంలో ఆరోగ్య సమస్యతో ఇబ్బంది పడుతూ ఆపరేషన్ చేయించుకున్నారని సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన వారి స్వగృహంకు చేరుకొని ఆరోగ్యంపై గురించి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా రైతు మిత్ర కాలనీలో కొచ్చేరువు రమణయ్య గారి బాబాయ్ ఇటు వలె మరణించినందున సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన వారి స్వగృహానికి కూడా చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ జిల్లా యూత్ విభాగ ఉపాధ్యక్షులు గజేంద్రనాథ్ రెడ్డి జడ్పిటిసి బద్దల రాజ్ కుమార్ పట్టణ మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి సోమేశ్ యాదవ్ మల్యాల భాస్కర్ రెడ్డి తాడూరు రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

- గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నూతన వాటర్ ట్యాంక్

తుగ్గలి,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:

ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలంలోని రాతన ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్, బోరులను పరిశీలించారు. నీటి నిల్వ, సరఫరా విధానం మరియు పరిశుభ్రత ప్రమాణాలు కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థినీలకు సరిపడా శుద్ధమైన తాగునీరు అందుతున్నాదా లేదా అని ఆరా తీశారు.వసతి గృహాల్లో విద్యార్థినీలు ఎదుర్కొనే సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా తాగునీరు. పారిశుద్యం, నాణ్యమైన భోజనం, నివాస గదుల నిర్వహాణపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. కొద్ది రోజుల క్రితం కలెక్టర్ పాఠశాలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థినీలు ఎదుర్కోంటున్న తాగునీటి సమస్యను ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై తక్షణమే కలెక్టర్ స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి వాటర్ ట్యాంక్ మరియు ఆర్.ఓ. ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం విద్యార్థులకు నిరంతరాయంగా నీరు అందుతుండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఇన్‌చార్జ్ ఆర్డీవో మధుసూధన్‌రెడ్డి, ఆర్‌ధభ్ూాఎస్ ఎస్ఈ మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి.. కృషి చేస్తా..!

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలలో కల్లూరు మండల యువజన విభాగం అధ్యక్షులుగా లక్ష్మీపురం గ్రామానికి చెందిన బోయ మధు నియమితులైన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి, యువనాయకుడు వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, లక్ష్మీపురం సత్యం రెడ్డి, పందిపాడు శివ శంకర్ రెడ్డి, దూపాడు నాగేశ్వర రెడ్డి, సుబ్రమణ్యం, ప్రతాప్ రెడ్డి, దందు లక్ష్మీకాంత రెడ్డి, పర్ల అశోక్ రెడ్డి, మార్కాపురం మాజీ సర్పంచ్ మద్దిలేటి, చెట్లమల్లారం మధు, మహేష్, నాయకల్ భాష, బియ్యం భాస్కర్ రెడ్డి, ఎద్దుల శివారెడ్డి, ఇలియాస్ భాష పాల్గొన్నారు.

జొన్నల కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి యన్‌యండి ఫరూక్

నంద్యాల ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి :

రైతులుతాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందేలా చూడటమే ప్రభుత్వ ప్రదానలక్ష్యమని అంద్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ ,ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యనండి ఫరూక్ అన్నారు.మంగళవారము నంద్యాల మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన రబీ సీజన్ 2025=2026 జొన్నల కొనుగొలుకేంద్రాన్ని మంత్రి యన్‌యండి ఫరూక్ మార్కెఫెడ్‌డైరెక్టరు తులసిరెడ్డి మరియు ఇతర ఉన్నతాదికారులతో కలిసి ప్రారంబించారు. ఈసందర్బముగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల (అర్‌బికె)ద్వారా ప్రభుత్వం పారదర్శకంగా జొన్నల కొనుగోలు చేపడుతుందని తెలిపారు. దళారీల ప్రమేయము లూకుండా మద్దత్తు ధరనేరుగా రైతుల ఖాతాల్లోకి జమ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ రబీ సీజన్‌కుగాను ఈ కింది విదముగా మద్దఉతంత ధరలను నిర్ణయించిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.హైబ్రిడ్(మహేంద్రరకం) రూ 3699మల్దఇ రూ 3749 గా ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమానాల(తేమశాతము 13:లోపు చెడిపోయిన గింజలు 1వాతములోపుమొదలైనవి) ప్రకారము జొన్నలను మాత్రమే కొనుగోలు చేస్తారని అన్నారు.ఈ పంటను నమోదు మరియు ఈ కెవైసి పూర్తయిన రైతులకు మాత్రమే ఈ సదుపాయాన్ని వినయోగించుకోవాలని తెలిపారు. పంట విక్రయించిన తర్వాత ఎప్‌టిఒ(ఫండ్ ట్రాన్స్‌ఫర్) ద్వారా డబ్బులునేరుగా రైతులఖాతాలోకి జమ చేయబడతాయన్నారుఒక వేళ రైతులేస్వయంగా గొనే సంచులు హామాలీ మరియు రవానా ఏర్పాట్లు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారము అ మోత్తాన్ని కూడా రైతు ఖాతాలో అదనముగా చెల్లిస్తామన్నారు.రైతులకుఏవైనా ఇబ్బందులు ఎదురైతే పిర్యాదు చేయడానికి రాష్ట్ర స్థాయి టోల్‌ఫ్రీ నెంబరు 1967కు లేదా జిల్లా కంట్రోల్‌రూమ్ నెంబరు 18514294866ను సంప్రదించాలని తెలిపారు. ఈకార్యనికమంలో అర్డిఒ విశ్వనాద్ ఎమ్మరోలు శ్రీవాణీ, శ్రీనివాసులు యంపిడిఒ సుగుణక్ష సివిల్ సప్లయ్ రాజునాయక్ ,మార్కెబ్డ్ అదికారి అనూష సవిల్‌సప్లయ్ అదికారి విశ్వేశ్వరరెడ్డి యమ్ఎఒ స్వప్నిక,నంద్యాల అగ్రికల్చర్ ఎఒ ప్రసాదు,నంద్యాల,గోస్పాడు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తలుపులు తెరుచుకోని.. సచివాలయం..!

నిరాశతో వెను తిరుగుతున్న ప్రజలు రైతులు

చిప్పగిరి,ఏప్రిల్ 21, ప్రభాతవార్త: ప్రజలకు మరింత చేరువగా అయ్యి కార్యాలయాలు మట్టూ తిరుగుకుండా ప్రజల వద్దకే అధికారులను పంపి పాలన అందించాలనే ఉద్దేశంతో అప్పటి వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాలను ఏర్పాటు చేసి అధికారులు, వాలంటీర్ల ద్వారా పాలన సాగించారు.అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సచివాలయాల ద్వారానే ప్రజలకు మరింతగా సేవ చేయాలని సచివాలయాలకు ఓ ప్రత్యేక అధికారిని పర్యవేక్షణ కోసం నియమించారు.అయితే కొందరి సిబ్బంది నిర్లక్ష్య కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరు గారి పోతుంది.మండల కేంద్రం చిప్పగిరిలోనే సచివాలయంకు వివిధ పనుల నిమిత్తం కొందరు ప్రజలు, బాధితులు కార్యాలయానికి వచ్చారు.అయితే ఉదయం 11 గంటలు అవుతున్న అధికారులు ఎవరూ రాకపోవడంతో మూసేసిన తలుపులు దర్శనమిచ్చాయి.ఈ సందర్భంగా పలువురుఖి ప్రభాతవార్త ఖితో మాట్లాడుతూ అధికారుల కోసం దాదాపు గంట సేపు నిరీక్షిస్తున్న విధులకు రాకపోవడం ఏమిటంటూ ప్రశ్నించారు. అధికారులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మండల కేంద్రంలో అధికారుల పనితీరు ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

మాట నిలబెట్టుకున్న.. మా నాయకుడు

నంద్యాల, ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి :

ఎన్నికల సమయంలో పొదుపు సంఘాలకు స్మార్ట్ పోనులు అంది స్తామని చెప్పిన మాట ప్రకారము పొదుపు సంఘాల విఒఎలకు స్మార్ట్ పోన్‌లు అందించారని రాష్ట్ర న్యాయ ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. మంగళవారము మంత్రి క్యాంపు కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(ఎస్ఈఆర్‌సి) ఏపి ప్రభుత్వం అద్వర్యంలో గ్రామ సంఘాల సహాయకులు (విఒఎ) లకు 5జి స్మార్ట్ పోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గతంలో మహిళలకు స్మార్ట్ పోన్‌లు అందిస్తానని మాట చెప్పారు. అ మాట ప్రకారమే వాటిని అందించారని చెప్పారు. పాలనలో సాంకేతికతను జోడించి పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేయడములో బాగంగా విఒఎలకు ఈ అత్యాదునిక5జి స్మార్ట్ పోన్‌లు అందించామన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత వేగంగా పాదర్శకంగా చేరవేయడములో ఈ పోన్‌లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే.. శిక్షలు తప్పవు..!

నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్తప్రతినిధి : వ్యవసాయేతర పరిశ్రమ అవసరాల కోసం యయూరియిను వినియోగించినట్లతే సంబందిత వారిపై కేలు నయమోదు చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. మంగళ వారము కలెటక్టరేట్ లోనివీడియో కాన్పరెన్సు మాల్లో జిల్లా కలెక్టరు అద్యక్షతన ఎరువలు టాస్క ఫోర్సు సమావేశము నిర్వహించారు. ఈ సమావేషములో జిల్లా యస్నపి సునీల్ షేరాన్ ఎయస్పని జావలి అల్ఫోనన్స వ్యవసాయ శాఖ జేడి వెంకటేశ్వర్లు సంబంది అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ రైతుకలు సరఫరా చేయాల్సిన యూరియా వంటి ఎరువులు పరిశ్రమలు (ఇండిస్ట్రీస్) వైపు మళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. యూరియాను అవసరమైన మోతాదులోనే వినియోగం

చేలా రైతులకు అవగామణ కల్పించండముతో పాటు యూరియా ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అదికారులకు సూచించారు. అలాగే గ్రామ, మండల డివిజన్ మరియు జిల్లా స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ఎరువల సరఫరా మరియు వినయోగముపై నిరంతరము నిఘాంచాలని స్పష్టం చేశారు. ముఖ్యగా ఇతరజిల్లాలకు ఎరువుల అక్రమ రవాఎణా జరుగ కుండా టాస్క్ ఫోర్స్ బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అదేశించారు. జిల్లా యస్పి మాట్లాడుతూ రైతులకు అందాల్సిన ఎరువుల విషయంలో ఎవరైనా కావాలని కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువల అక్రమ రవానా వంటి చర్యలకు పాల్పడిన వారాపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. టాస్కఫోర్సు బృందాలు నిరంతరము ఎరువుల దుఖానాలపై తనికీలు నిర్వహిస్తూ సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తాయిన అయన వెల్లడించారు. ఈ విషయమై సంబందిత పోలీసు అదికారులకు కూడా కఠిన అదేశాలు జానీ చేసినట్లు తెలిపారు. ఈ టాస్క్ పోర్సు కమిటిలో సివిల్ సప్లయ్డియం జిల్లా రెవెన్యు అదికారి ఇండస్ట్రీన్ డియం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని.. గిరిజన గ్రామాలు..!

(మొదటి పేజీ తరువాయి) : చెంచు గిరిజనుల మునుగడుగు ఎన్ని అవంతరాలు ఎదురవుతున్నాయి అభివృద్ధికి దూరంగా ఉంటు అడవిని నమ్ముకొని అక్కడే ఉండి చీకట్లోనే జీవితాలు కొనసాగిస్తూ వారి జీవన సంస్కృతికి సాంప్రదాయాలలో వైవిధ్యం వంటి నల్లమల్ల గిరిజనుల జీవనం నేటికీ అభివృద్ధి కుంటూ పడుతూనే ఉంది నేడు చెంచుల రాజధాని లో కాంది సిక్కోలుగా దుర్భారమైన జీవితం నల్లమల్ల రారాజులు చెంచులు అనుభవిస్తున్నారు రెండు జిల్లాల సరిహద్దుల్లో చుట్టూ దట్టమైన నల్లమల అడవులు ఒకప్పుడు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది కనీసం ఇప్పుడు ఆటో వెళ్లడానికి కూడా అనుమతించని అటవీ శాఖ అధికారుల అడ్డంకులు వీరి అభివృద్ధికి ఎన్నో విధాలుగా మారుతుందని చెప్పవచ్చు పె చెరువు చెంచుగూడెంలో నేటికీ 70 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి ఈ గిరిజనులకు మంచినీటి వసతులు విద్య వైద్యం తోపాటు సొంతింటి కల విద్యుత్ సరఫరా లేక చీకట్లోనే మగ్గిపోతున్నారు గిరిజన మహిళా గర్భవతులు ప్రసవించేందుకు పెచెరువు నుంచి బయలుదేరాలి అంటే దాదాపు 70 కి మీటర్ల ప్రయాణం కొనసాగించాలి ఒకవేళ రాత్రివేళ సమయంలో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ప్రాణాలు అక్కడే వదులుకోవాలి సొంత ఇంటికి కల అందరికీ నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో చెంచుల రాజధానిలో ఇల్లా నిర్మాణం పనులకు అటవీశాఖ ఎన్నో అడ్డంకులు చేపడుతున్నారు సౌకర్యం మౌలిక సదుపాయాలు బస్సు సౌకర్యం లేక నల్లమల లో నివసించే చెంచు గిరిజనులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయ్యా పవన్ కళ్యాణ్ మా చెంచుగూడెంలను సందర్శించి మేం పడుతున్న కష్టాలను తెలుసుకొని మా గూడాలను అభివృద్ధి చేసి పాలకులు అధికారులు మా వైపు కన్ను ఎత్తి చూడడం లేదు కనీసం మీరైనా స్పందించి చీకట్లోనే జీవనం కొనసాగిస్తున్న మా చెంచు గిరిజనులకు కూటమి ప్రభుత్వంలో రాజధానికి బాటలు వేయాలని నల్లమల్ల చెంచు గిరిజనులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తమ సమస్యలు పరిష్కరించే విధంగా విన్నపిస్తున్నారు ఏది ఏమైనప్పటికీ నల్లమల లో నివసించే చెంచు గిరిజనుల జీవిత చరిత్ర కథ పై అధికారులు పాలకులు స్పందిస్తారా...! లేక గిరిజన జాతిపై వచ్చే నిధులను పక్కదారి పట్టించి పాలకులు అధికారులు కుమ్మక్కై వారి జాతి అంతరించిపోయే విధంగా వ్యవహరిస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం..! కూటమి ప్రభుత్వంలో నల్లమల్ల చెంచు గిరిజనుల అభివృద్ధికి పాటుపడుతూ ఏజెన్సీ ప్రాంతాల తరహాలో నల్లమల్ల చెంచుగూడాలను అభివృద్ధి చేస్తారా లేదా అనే విషయం కోసం వేచి చూద్దాం..!

ఆదోని నారాయణ విద్యార్థుల హవా..

ఆదోనిలీగల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; జేఈఈ మెయిన్స్ ఫలితల్లో ఆదోని నారాయణ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి విజయ ఢంకా మోగించారు. ఇదులో భాగంగా జె.దాదాఖలందర్ ఆలిండియా ర్యాంకు 2307 కేటగిరీ ర్యాంకు 277, అలాగే టి.బజారి 13438, చైతన్య రాఘవ 15694, కె.అక్షత్ 16314, జి.చంద్రకళ 19886, సుమంత్‌రాజ్ 19922, ఆర్.విష్ణున్ 20646, సి.రాహుల్ 22469, రూప పాటిల్ 24678, అలాగే 50కే లోపు 19 మది, 80కే లోపు 24 మంది, లక్ష లోపు 31 మంది ర్యాంకులు సాధించారన్నారు. జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కర్నూలు నారాయణ విద్యా సంస్థ కోర్‌డీన్ పి.లింగేశ్వరరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ కె.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్, సి.సుబ్బరాయుడు మాట్లాడుతూ చక్కటి ప్లానింగ్, ఎగ్జిక్యూషన్‌తో ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను, వారిని ప్రోత్స హించిన తల్లిదండ్రులను అభినందించారు. బొకే అందజేసి స్వీట్లు తినిపించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రమణారెడ్డి, ఏఓ ఈరన్న, అధ్యాపకులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

గంజహళ్లి చెరువు మట్టి తవ్వకాలను నిలిపివేత

గోనెగండ్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలోని చెరువులో నల్లమట్టి తవ్వకాలను మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు నిలిపివేశారు. మంగళవారం ఆశాఖ జేఏఈఈ రంగడు చెరువును పరిశీలించాడు. గతంలో 14 మంది రైతులకు ఇచ్చిన మట్టి తవ్వకాల అనుమతులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రంగడు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన పత్రంను గ్రామరైతులకు అందజేశారు. గతంలో రైతులు ఆబ్జెక్షన్ తెలపక పోవడం వల్ల అనుమతును ఇచ్చారని రైతులు అడ్డు చేప్పడంతో నిలిపివేసినట్లు తెలిపారు. గ్రామ రైతులు మట్టిని తవ్వుకుంటామని అనుమతులను కోరితే వారికి ఉన్నతాధికారులు అనుమతులు ఇస్తారని తెలిపారు. మహేశ్వరెడ్డి, తోలురాముడు, మాజీ ఎంపీటీసీ గంజల్లయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం ఉపయోగకరం

హొళగుంద, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; తొలకరి వర్షాలు పడే ముందు భూమి తీవ్ర ఎండల ప్రభావం నుంచి రక్షించేందుకు ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరమని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకాదళ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చిన్నహ్యాట గ్రామంలో రైతులకు ఈ విధానంపై ఏఓ వివరించారు ఈ విధానం ద్వారా భూమికి సహజ సిద్ధంగా సారవంతమవుతుందని, రైతులు తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. మంత్రాలయం ప్రకృతి వ్యవసాయ ఏపీసీఎన్ఎఫ్ ఇన్‌చార్జి మాట్లాడుతూ నూనె జాతులు, గడ్డి జాతులు, తీగ జాతులు, ఆకుకూరలు, కూరగాయలు, అపరాలు వంటి 32 రకాల విత్తనలను కలిపి 25 కిలోల విత్తనాలను ఒకేసారి పొలంలో వెదజల్లారు. ఈ విధంగా విత్తనాలను చల్లి సాగు చేయడం వల్ల భూమిలో సహజసిద్ధంగా నత్రజని కార్బన్ పదార్థాలు ఏర్పడి నేల సారవంతంగా మారుతుందని వివరించారు. ఫ్రీ మాన్సూన్ పద్ధతి ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి నీరు త్వరగా ఆవిరి కాకుండా కాపాడుతుందని తెలిపారు. మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలి

హొళగుంద, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; జనాభా, కులగణన, బీఎల్ఓ డ్యూటీల నుంచి అంగన్‌వాడీలకు మినహాయింపు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని అధికారులు జనాభా, కులగణన చేయాలని అంగన్‌వాడీలపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. అన్ని సర్వేలను ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉందని, తమతో సాధ్యం కాదని చెబుతున్నా బలవంతం చేయడం అధికారులకు తగదన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీలకు పనులు అధికంగా ఉన్నాయని, పనిభారం పెరిగిందన్నారు. చిన్నారులు, బాలింతలకు పౌష్టికాహారం సరఫరా చేయడం, వారి హాజరు చూసుకోవడానికే సరిపోతుందన్నారు. అదనంగా జనాభా లెక్కలను చేయలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఫోన్‌లో ఈ యాప్ రాదని, తమను ఈ పనిని మినహాయించాలని వారుకోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ నాయకురాళ్లు లక్ష్మీ,సరస్వతి, రామాంజినమ్మ, అసిన, రంగమ్మ, పరిమళ,శారద,లక్ష్మి,మంజమ్మ,దుర్గమ్మ,ఖాజాబి,జలగంగమ్మ,ఈరమ్మ పాల్గొన్నారు.

జీవిత భీమా.. కుటుంబానికి ధీమా..!

మహానంది, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: జీవిత భీమా కుటుంబానికి ధీమా అని నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పీ పి. సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం సబ్‌పోస్టాఫీసు పరిధిలోని బొల్లవరం గ్రామంలో పోస్టల్ శాఖ ఏర్పాటుచేసిన జీవిత భీమా పాలసీ తీసుకొని ఇటీవలే కుమార పీటర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోస్టల్‌శాఖ అధికారులు విచారణ జరిపి కుటుంబ పెద్ద అయిన నామినికి రూ.1,08,600ల చెక్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పోస్టాఫీసులో జీవితభీమా తీసుకోవాలని కోరారు. తక్కువ ప్రిమియం చెల్లించి ఎక్కువలాభం పొందే అవకాశం ఒక్క పోస్టల్‌శాఖ మాత్రమే కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెయిల్ వర్షల్ శేషిరెడ్డి, బీపీఎం ఫయాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో రక్తదాన శిబిరం

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామం వద్ద ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో రాంకో గ్రూప్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు పీఏసీ రామస్వామి రాజాగారి 132వ జయంతి సందర్భంగా సమాజ ఆరోగ్యానికి తమవంతు సహకారాన్ని మరోసారి తెలియజేస్తు యూనిట్ హెడ్ మీనాక్షి సుందరం, ప్రసిడెంట్ అడ్మిస్ట్రేషన్ ఎస్ రామరాజుల సమక్షంలో రక్తదాన శిబిరాని న్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను రక్షించే గొప్పసేవ అని అత్యవసర పరిస్థితుల్లో శస్త్రచికిత్సలు ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్యపరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండడం ఎంతో అవసరమని ఒక రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చున్నారు. ఈకార్యక్రమంలో రక్తదాన శిబిర మెడికల్ ఆఫీసర్ డా. వై శేనారెడ్డి పర్యవేక్షణలో అన్నివైద్య భద్రత నిబంధనలు పాటిస్తు నిర్వహించారు. రక్తదానశిబిరంలో 162 మంది పాల్గొని 162 యూనిట్ల రక్తం సేకరించి నంద్యాల ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. ఈకార్య క్రమం ద్వారా రాంకో గ్రూప్ సమాజసేవలో తమ సుదీర్ఘ సాంప్రదాయాన్ని కొనసాగిస్తు ప్రాంతీయ ఆరోగ్య వ్యవస్థకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు మరోసారి సంస్థ చాటుకుందని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్, రాంకో సిమెంట్ అధికారులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మహానంది పోలీస్

మహానంది, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: కాకీ అంటే కఠినం కాదు మనసున్న వారుకూడ అని నిరూపించారు. మహానంది పోలీస్ మంగళ వారం నంద్యాల సమీపంలోని సుగాలిమెట్ట దారిలో శ్రీనగరం గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై వెళ్తుంటే ప్రమా దానికి గురయ్యారు. విధుల్లో భాగంగా అటువెళ్తున్న కానిస్టేబుల్ నారాయణ స్వామి మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి పైకిలేపి నీళ్లు తాపించి 108వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అటుగావెళ్తున్న వాహనదారులు పోలీస్ సేవలనుచూసి శభాష్‌అంటూ జైకొట్టారు.

సమయపాలన పాటించాలి

కొత్తపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది ప్రతిఒక్కరు సమయపాలన పాటించాలని తహశీల్దార్ ఉమారాణి సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆమె మంగళవారం డిప్యూటి తహశీల్దార్ ఆరుణతో కలిసి మండల కేంద్రం కొత్తపల్లి, నందికుంట గ్రామ స్వర్ణ సచివాలయాలను అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా రికార్డులు తనిఖీచేసి హాజరుపట్టికను పరిశీలించారు. సచివాలయ డిజిటల్ సేవలు ఏవిధంగా అందుతున్నాయి అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ అయ్యేలా కృషిచేయాలన్నారు. సిబ్బంది హాజరు రికార్డు నిర్వాహణ ప్రజలకు అందుతున్న సేవలపై ఆమె సమీక్షించారు. ఫేషియల్ అటెండెన్స్ తప్పక పాటించాలని విధుల్లో పారదర్శకత చూపాలని ప్రజల ఫిర్యాదులను గడువులోగ పరిష్కరించాలన్నారు. భూ రికార్డులను ఎప్పటికప్పుడు సమయపాలన పాటించాలని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అయా గ్రామాల పంచాయితీ సెక్రెటరీలు, విఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

గువ్వలకుంట్లలో బడిపిలుస్తుంది

కొత్తపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో ఎంఈవో-2 ఇనాయతుల్లా ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు డ్రైవ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. 2026-27 విద్యాసంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా గువ్వలకుంట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నురుల్లా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో కాలనీ వీధుల వెంట రంగురంగుల జెండాలు, విద్యాప్రాముఖ్యత తెలిపే జెండాలను నినాదాలు చేస్తు ఇంటింటికి అవగాహన కల్పించారు. ఎంఈవో-2 ఇనాయతుల్లా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 సంవత్సరాలు పూర్తి అయిన బిడ్డలను ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులను ఉన్నత పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్య అలవాట్లపై శ్రద్ధచూపాలి

రుద్రవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: పిల్లల ఆరోగ్యంపై వారి అలవాట్లపై తల్లులు ప్రత్యేక శ్రద్ధచూపాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రషీదా బేగం అన్నారు. మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నకంబలూరులో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వడి కార్యకర్తలతో పిల్లల తల్లులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులకు జంక్‌ఫుడ్ తినిపించడం వల్ల చిన్నారుల్లో ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని ఆమె అన్నారు. అలాగే పిల్లలకు ప్రతితల్లి హెల్తీఫుడ్ ఇవ్వాలని ఆమె తెలిపారు. పిల్లలకు 2సంవత్సరాలు నిండేసరికి మెదడులో 80 శాతం అభివృద్ధి చెందుతుందని ఈ సమయంలో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేయాలని చిన్నారులకు మొబైల్‌వాడకం తగ్గించి అరుబయట ఆటలు అడుకునేలా చూసుకోవాలని పిల్లలతో రోజు కొద్దిసేపు సమయం కేటాయించి పిల్లల ఆరోగ్యంపై వారి అలవాట్లపై శ్రద్ధచూపాలని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పద్మావతి, షాహినూరు, రాజేశ్వరీ, ఆశావర్కర్లు, అంగన్వాడీ అయాలు ఉన్నారు.

పెద్దరాజుపాలెంలో బడి పిలుస్తుంది" కార్యక్రమం

బనగానపల్లె, ఏప్రిల్ 21 ప్రభాతవార్త; మండలంలోని పెద్దరాజు పాలెం గ్రామంలో "బడి పిలుస్తుంది" కార్యక్రమం యూటీఎఫ్ మండలాధ్యక్షులు ఎన్. ప్రతాప్ ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె. నడిపి భూషన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేర్పు కోసం ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు బలమైన ఆధారంగా నిలుస్తాయని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా సహాధ్యక్షులు కే. సత్యప్రకాశ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, "తల్లికి వందనం" వంటి కార్యక్రమాలు పాఠశాలల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు బడి ఈడు పిల్లలను, ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను నూతన అడ్మిషన్లుగా చేర్చుకున్నారు. పసుపుల తండా ఉపాధ్యాయులు మల్లికార్జున నాయక్, ఎర్రగుడి పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్ర, యూటీఎఫ్ ఆర్థిక కార్యదర్శి, మీరాపురం పాఠశాల ఉపాధ్యాయులు వై. మనోహర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి రూ.లక్ష విరాళం

బనగానపల్లె, ఏప్రిల్21, ప్రభాతవార్త: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి భక్తులు ఉదారంగా విరాళం అందజేశారు. అనంతపురం జిల్లా, యాడికి మండలం తూట్రాళ్ళపల్లె గ్రామానికి చెందిన యలమకూరి రామాంజనేయులు, వారి ధర్మపత్ని యలమకూరి నాగేంద్రమ్మ మరియు కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.1,00,000/ నగదు విరాళాన్ని సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

మైనార్టీల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది

హొళగుంద, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; పేద ముస్లింల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని 1985లోనే కార్పొరేషన్‌ను స్థాపించి నిధులు కేటాయించిన మహానేత ఎన్.టి.రామారావు దృష్టి మరువలేనిదని, ఆ దిశలోనే ఆ కార్పొరేషనన ద్వారా విస్తృతంగా రుణాలు మంజూరు చేసి ముస్లిం యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న మహనీయుడు సీఎం చంద్రబాబునాయుడు అని టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షాదీఖానాలు, ఈద్గాలు, దర్గాలు, మసీదుల నిర్మాణం, మరమ్మతుల కోసం ఆర్థిక సాయం అందిస్తూ మైనార్టీల మనసులు గెలుచుకున్న నేత సీఎం చంద్రబాబునాయుడు అని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర మైనార్టీశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆలయం వద్ద చలువపందిర్లు ఏర్పాటు

కొత్తపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: సప్తనదుల సంగమేశ్వరంలో స్వామివార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి సహకారంతో చలువపందిళ్లు ఏర్పాటుచేసినట్లు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. వేసవికాలం ప్రారంభం కావడంతో నీటికి ఇబ్బంది లేకుండా తాగునీటి కోసం కొళాయిల వద్ద 2 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్‌ట్యాంకును ఏర్పాటు చేశామన్నారు. చేతిపంపు వద్ద భక్తులు కాళ్ల కడుకునేందుకు నాలుగు డ్రమ్ములు, మగ్గులను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దాదాపు 20 సంవత్సరాల నుండి భక్తుల కోసం ఈ సౌకర్యాలు కల్పిస్తున్నామని మృగశిర కార్తీవరకు ఈ సదుపాయాలు ఉంటాయన్నారు.

నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలిసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

శాస్త్రోక్తంగా రుద్రమూర్తికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : లోక కల్యాణంకోసం ఆలయ ఈశాన్య భాగంలో గల రుద్రవనములోని (రుద్రపార్కులోని) రుద్రమూర్తికి మంగళవారంనాడు శాస్త్రోక్తంగా పూజాదికాలను నిర్వహించడం జరిగింది. కాగా ఈ రుద్రవిగ్రహన్ని గతంలో వైశాఖ మాసములో నెలకొల్పడం జరపడంతో ఈ కారణంగా ప్రతి సంవత్సరం వైశాఖ మాసములో ఆరు ద్రానక్షత్రం రోజున ఈ రుద్రమూర్తికి ప్రత్యేక పూజాదికాలు నిర వ్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యాంలోనే ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం సుఖశాంతులతో విలసిల్లాలని, జనులందరికి సుఖసంతోషాలు కలగాలని పేర్కోనబడింది. తరువాత రుద్రమూర్తికి అభిషేకం నిర్వహించబడింది. అర్చకులు రుద్రమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, సుగంధోదకాలతోనూ, ఆ తరువాత జలంతోనూ ఈ అభిషేకం నిర్వర్తించబడింది. అనంతరం రుద్రదేవునికి బిల్వార్చనను జరిపి పుష్పార్చన చేయబడింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ యం.హరిదాసు, అర్చకులు, సంబందిత సిబ్బంది పాల్గోనా న్నరు.

కొట్టాలచెరువు ప్రాథమిక పాఠశాలలో "ప్లే జోన్ " ఏర్పాటు

ఆత్మకూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , కొట్టాల చెరువు లో ప్లే జోన్ ఏర్పాటు చేశారు..దాతల సహకారం తో పిల్లలకు ఊయల, జారుడు బల్ల, వాటర్ కూలర్ ఏర్పాటు చేశారు..అలాగే విద్యా వారోత్సవాలలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు ..స్థానిక గ్రామంలో బడి ఈడు పిల్లలను దాదాపు 25 మంది విద్యార్థులు 1 వ తరగతి లో 202627 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ పొందారు..అందరికీ మండల విద్యాధికారులు మార్గరేట్ అయూబ్ అడ్మిషన్ పత్రాలు అందించారు.."బడి పిలుస్తోంది " కార్యక్రమం లో భాగంగా బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందిపుచ్చుకోవాలని మండల విద్యాధికారులు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌లో నో స్టాక్ బోర్డు..

: వాహనదారుల ఇబ్బందులు..

కౌతాళం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: కౌతాళం మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్‌లో ఇంధనం కొరత ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంక్ వద్ద "నో స్టాక్" బోర్డు పెట్టడంతో పెట్రోల్ కోసం వచ్చిన పలువురు వాహనదారులు నిరాశతో వెనుతిరిగారు. ప్రతిరోజూ ఈ బంక్‌పై ఆధారపడే గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, రైతులు ఇంధనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అత్యవసర అవసరాల కోసం వచ్చినవారు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఇంధనం కొరతకు కారణాలపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని, ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బసవేశ్వర రథోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి!

చిప్పగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామంలో నేడు (బుధవారం) జరిగే బసవేశ్వర రథోత్సవ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ కోరారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ గుమ్మనూరులో ప్రతి ఏటా బసవేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుందని, ఈ రథోత్సవ కార్యక్రమానికి ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. కనుక కూటమి నాయకులు(టిడిపి బిజెపి జనసేన) అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని గుమ్మనూరు నారాయణ కోరారు.

పొలికి వరచితంబర స్వామి ఆరాధానోత్సవాలు..

డోన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో వెలసిన ఎంతో మహిమాన్వితమైన శ్రీ శ్రీ పొలికి వరచితంబర స్వామి ఆరాధన మహోత్సవాలు ఈనెల 23 ,24 వ తేదీలలో అనగా గురు ,శుక్ర వారాలలో ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరాధన ఉత్సవాలలో భాగంగా చితంబర స్వామి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, ఆధ్యాత్మిక వక్తలచే సత్సంగ కార్యక్రమాలు ,అఖండ భజన, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. అదేవిధంగా 23 తేది గురువారం ఉదయం 11:35 ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ వారి దివ్య రాతి పాదుకల ప్రతిష్ఠ కార్యక్రమం జరుగును. కావున శ్రీ శ్రీ పొలికి వరచితంబర స్వామి సన్నిధిని దర్శించి స్వామి ఆరాధన మహోత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కమిటీ సభ్యులు కోరారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చలివేంద్రం నిర్వీర్యం

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: తీవ్ర ఎండల్లో ఒక్క గ్లాస్ చల్లని నీరు దొరికితేనే ఉపశమనం లభించే పరిస్థితి నెలకొంది. అలాంటి సమయంలో దాహంతో చలివేంద్రం వద్దకు వెళ్లే ప్రజలకు ఖాళీ కుండలే ఎదురవుతున్నాయి. ఇదే పరిస్థితి ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కనిపిస్తోంది. ప్రజల కోసం మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రస్తుతం పేరుకే మిగిలిపోయింది. ప్రారంభ సమయంలో హంగు ఆర్భాటాలతో ప్రారంభించి, పత్రికల ముందు ఫోజులు ఇచ్చిన ఈ చలివేంద్రాన్ని తరువాత పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కుండల్లో నీరు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రతిరోజూ వందలాది మంది రిజిస్ట్రేషన్లు, ఇతర పనుల కోసం వస్తుంటారు. ఎండలో అలసిపోయి తాగునీరు కోసం చలివేంద్రం వద్దకు వెళ్లేవారికి ఖాళీ కుండలే కనిపించడంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఇలాంటి నిర్లక్ష్యం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి, చలివేంద్రంలో నిరంతరం తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్చి ప్రతిష్టకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన సంఘ పెద్దలు

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు మండలం కడివెళ్ల గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఏబీఎం చర్చి ప్రతిష్ఠ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డిని చర్చి సంఘ పెద్దలు, గ్రామ ప్రజలు మంగళవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు, కాలనీవాసులు కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. చర్చి నిర్మాణం పూర్తవడం గ్రామానికి ఆనందకర విషయమని, ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ఈ చర్చి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు కలిసి ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని స్వీకరించి, సమయం అనుకూలిస్తే కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు, గ్రామ పెద్దలు, యువకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా వి.గిరి కుమార్ రెడ్డి



ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: ఎమ్మిగనూరులో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారుగా వి.గిరి కుమార్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. తహశీల్దార్ శ్రీనివాసులు సమక్షంలో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎలెక్షన్ డీటీ గా పనిచేసిన వలి బాషకు తహశీల్దార్‌గా పదోన్నతి లభించడంతో ఆయనను పెద్దకడుబూరుకు తహశీల్దారుగా బదిలీ చేశారు. దీంతో ఎమ్మిగనూరులో ఖాళీ అయిన ఈ స్థానానికి వి.గిరి కుమార్ రెడ్డిని నియమించారు. గిరికుమార్ రెడ్డిని గ్రామసేవకులు అందరు కలసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గిరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలను స్వచ్ఛంగా, పారదర్శకంగా నిర్వహించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, సిబ్బంది సమన్వయం, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బాల్య వివాహాలను నివారించడం అందరిబాధ్యత..

– జిల్లా బాలల సంరక్షణ అధికారి..

పగిడ్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : బాల్య వివాహాలను నివారించడం అందరి బాధ్యత అనీ నంద్యాల జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్న ప్రియదర్శిని అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, పిఎస్ లకు, విఆర్ఓలకు మహిళా పోలీస్‌లకు, ఎఎన్ఎం లకు మంగళవారం బాల్య వివాహాలను నివారించడం,పిల్లల సంరక్షణ,సైబర్‌క్రైమ్, భ్రూణహత్యలు, లింగవివక్షతపై నందికొట్కూరు సిడిపిఓ మంగావలి అధ్యక్షతన ఒక్కరోజు శిక్షణఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ,మండల విద్యా శాఖాధికారి పి.సుభాన్, పగిడ్యాల పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్, పాల్గొన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్న ప్రియదర్శిని మాట్లాడుతూ 8వతరగతి,10వతరగతి చదువుతున్న అమ్మాయిలు నియంత్రణ లేక వెళ్లిపోతున్నారనీ వీరు క ంట్రోల్ అయితే బాల్యవివాహాలను నివారించవచ్చున్నారు. నంద్యాల జిల్లాలో 15 బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో 13బాల్య వివాహాలను అపామన్నారు.అమ్మాయికి 18యేళ్లు, అబ్బాయికి 21యేళ్లు నిండకముందే వివాహం చేయడం తప్పనీ, బాల్య వివాహాలవల్ల పిల్లల చదువు మధ్యలో ఆగిపోవడం, అరోగ్యం దెబ్బతినడంతో పాటు భవిషత్తు అందకారమవుతుందన్నారు. చట్ట ప్రకారం బాల్యవివాహాలు పూర్తిగా నిషేధమనీ, వివాహాలను నిర్వహించిన ప్రోత్స హించినవారిపై చట్టప్రకారం 2సంవత్స రాల వరకు కఠిన కారాగార శిక్ష లేదా రూ.1లక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నారు. బాల్యవివాహాలను సమన్వయంతో నివారించవచ్చున్నారు. ముఖ్యంగా బాలికల్లో అవగాహన కల్పించాలనీ, నెలకు ఒకసారి గ్రామపంచాయతీ సమావేశాలు నిర్వహించి బాల్య వివాహల వల్ల జరిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించాలన్నారు. చట్టాల గురించి సవివరంగా జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్న ప్రియదర్శిని వివరించారు. వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యలేని కుటుంబాలలో బాల్యవివాహాలు జరుగుతున్నాయనీ విద్య జీవితాలను మారుస్తుందన్నారు.పిల్లలను సెల్‌ఫోన్, టీవికి దూరంగా వుంచాలనీ, లేనిచో కళ్ళుదెబ్బతింటాయన్నారు. ఎంఈఓ పిసుభాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ప్రశ్నించే తత్వం రావాలనీ, మనుషుల్లో మార్పురావాలన్నారు. బాలికలకు అడుగడుగున అవమానాలు జరుగుతుందన్నాయనీ, వాటిని అధికమించాలంటే చదువుముఖ్యమన్నారు. అబ్బాయిని, అమ్మాయిని సమానం తల్లిదండ్రులు పెంచాలనీ వ్యత్యాసం చూపరాన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా బాల్య వివాహం జరగకుండా అందరు కలిసి కట్టుగా నివారించవలసిన బాధ్యతమనపై వుందన్నారు. ఎంపిడిఓ సుమిత్రమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలవల్ల పిల్లలు నాశనమవుతున్నారనీ, నరకకూపడంలో నెట్టివేయబడుతున్నారన్నారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్నది బాల్యవివాహాలు అరికట్టవలసిన బాధ్యత అందరిపైన ఎంతైనా వుందన్నారు. సిడిపిఓ మంగావలి మాట్లాడుతూ బాల్యవివాహాలపైన క్షేత్రస్థాయిలో అవగాహన కల్గించి నివారణకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలన్నారు. గర్భవతి సెల్‌ఫోన్ వాదరాదనీ, అలా చేయడంవల్ల పుట్టేపిల్లలు మందబుద్ధి, ఊభకాయం, పిల్లలందరితో కలిసితిరగకపోవడం జరుగుతుందన్నారు. కావున సెల్‌ఫోన్ వాడక పూర్తిగా తగ్గించాలనీ సూచించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, అంగన్వాడీ కార్యక్తలు, ఎఎన్ఎంలు, పిఎస్‌లు, విఆర్ఓలు, మహిళాపోలీస్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వరస్వామి 893 వ జయంతి

నందికొట్కూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: పట్టణంలో ఎంతో ప్రసిద్ది గాంచిన శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో బసవేశ్వరస్వామి 893వ జయంతి పురస్కారించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించారు. మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలుచేసి పటాన్ని ఆలయప్రాంతంలో ఊరేగింపుచేసి అర్ధరాత్రి వరకు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు.ఆలయకమిటీ నిర్వాహకులు కేదారేశ్వరప్ప, గంగప్ప, సాంబశివప్ప, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే ఊరుకోము

ఆలూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: జనసేనాని అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అనుచిత విమర్శలు చేయడాన్ని జనసేన నాయకులు వెంకప్ప తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆలూరు ప్రభుత్వ వసతి గృహంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆలూరు నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ వెంకప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు ప్రజల కోసం నిరంతరం పోరాడుత్ను జనసేనానిపై ఎమ్మెల్యే విమర్శలు చేయడం పద్దతి కాదని, ఎమ్మెల్యేగా నియోజకవర్గం అభివృద్దికి కృషిచేయాలని ఆయన సూచించారు. జనసేన పార్టీ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి జనసేన కృషి చేస్తుందన్నారు. జనసేన నాయకులు బోయ రనంజిత్‌కుమార్, స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూ ముస్లీం ఐక్యతకు ప్రతీక శ్రీమతి రోకియాబి ఉరుసు

వెలుగోడు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: హిందూ ముస్లీంల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది శ్రీమతి కోకియాబి ఉరుసు. నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణంలో శ్రీమతి రోకియా బీబి దర్గా. ప్రతి సంవత్సరం ఉరుసు అత్యంత వైభవంగా జరుగుతుంది. స్త్రీ జాతిలో పుట్టి అనేక మహిమలను చూపి ప్రఖ్యాతిగాంచారు. అనేక దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి దూప దీప నైవేద్యాలు సమర్పించి తరిస్తారు. ఆమె దువా వల్ల భక్తుల కోరికలు భగవంతుడు తప్పక నెరవేరుస్తారని భక్తుల నమ్మకం. ఉరుసు సంధర్భంగా దర్గా పరిసర ప్రాంతాలు అత్యంత వైభవంగా అలంకరించబడుతాయి. ఈ నెల 23వ తేదీ రాత్రి 11 గంటలకు దర్గా వారి ఇంటి నుండి గంధము ఊరేగింపు దర్గా ఆత్యంత వైభవంగా భాజా భజంత్రీలతో భాణా సంచా కాల్చుతూ దర్గాకు చేరుకుంటుంది. 24వ తేదీ ఉరుసు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. 24వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి బండలాగుడు పోటీలు, 11 గంటలకు గుండు బరువులు ఎత్తు పోటీలు, మధ్యాహ్నం మనిసిచే బండి లాగుడు పోటీలు. గెలుపొందిన వారికి వెండి మెడల్స్ దాతలచే బహురించబడుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉరుసు మహోత్స వానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల యం.పి.బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మాజీ ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి, టిడిపి నాయకులు అన్నారపు శేషిరెడ్డి, హాజరు అవుతారని దర్గా కమిటీ కార్యదర్శి దర్గా మహబూబ్‌బాష, ఉపాధ్యాక్షుడు రహామాన్ తెలిపారు.

ప్రభుత్వ బడి పిలుస్తోంది భారీ ర్యాలీ

నందికొట్కూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: ప్రభుత్వ బడి పిలుస్తోంది అంటు పట్టణంలోని బి.ఆర్.ఆర్.నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట(బాలుర) ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తూ, సంక్షేమ పథకాలు ఇస్తు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అత్యున్నత అర్హతలు, అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని కావున విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు తెలిపారు. అనంతరం కాలనీ కూడలీలో మానవహారంగా ఏర్పడి స్తానికులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యబాయి, ప్రథమ సహాయకురాలు సాలమ్మ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు విజయకుమారి, లలితమ్మ, లలితకుమారి, వెంకటరమణ, ఈశ్వరయ్య, మల్లికార్జునరెడ్డి, రామిరెడ్డి, నాగేషులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య కింద బాలల ఆరోగ్య పరిశీలన

పత్తికొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో పత్తికొండలోని బాలసదన్‌లో ఆదోని ఎన్‌హెచ్ఎం-డిఈఐసి బృందం, కో-లోకేటెడ్ పిహెచ్‌సి బృందం సమన్వయంగా బాలల ఆరోగ్య పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలందరికి సమగ్ర ఆరోగ్య పరీక్షలను చేసి వారి ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలో ఉన్నట్లు గుర్తించారు.ప వారికి తగిన చికిత్స విధానాలు మరియు ఆరోగ్యకరమైన దిన చర్యను పాటించడం యొక్క మార్గదర్శకాలను సూచించారు. బాల సంరక్షణ సంస్థలు మరియు ప్రత్యేక దత్తత సంస్థలలో నివసిస్తూన్న పిల్లలకు నియమిత ఆరోగ్య పరీక్షలను సక్రమంగా అమలు చేయుటకు నిర్దేశిత ప్రోటోకాల్స్ మరియు మార్గదర్శకాల ప్రకారం ఈ స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ వైద్య అధికారి డాక్టర్.సుజాత, డా.కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు సమీర్‌బాష ఎంపిక

ఆలూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: ఈ నెల 24 నుండి 29 వరకు తెంగాణ రాష్ట్రంలో వరంగల్‌లో జరిగే జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు హత్తిబెలగల్ జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థి ఎస్.సమీర్‌బాష అండర్-14 విభాగంలో ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయుడు రామసుబ్బయ్య తెలిపారు. అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు కాశీంవలి, నరహరి, నాగరాజు, చంద్రశేఖర్‌నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ రవీంద్ర పీఈటి చిన్నబాబు అభిందించారు.

పాఠశాలకు బీరువా బహుకరణ

పగిడ్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : పూర్వపు విద్యార్థి ప్రస్తుతం మండల విద్యాశాఖాధికారి -2గా పనిచేస్తూ పాఠశాలకు బీరువాను బహుకరించిన సంఘటన మంగళవారం పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో చోటుచేసుకుంది. పాత ప్రాతకోటలో యర్రం మురళీమోహన్‌రెడ్డి ప్రాథమిక పాఠశాలలో 1972 నుండి 1977వరకు విద్యను అభ్యషించారు. పూర్వపు విద్యార్థి ఉన్నత విద్యను అభ్యషించిన యర్రం మురళీమోహన్‌రెడ్డి ఉపాధ్యశిక్షణ పొంది పడమర ప్రాతకోట ప్రాథమిక పాఠశాలలో ప్రథమంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. అంచలంచలుగా పదోన్నతి పొంది మండల విద్యాశాఖాధికారి -2గా విదులు నిర్వహిస్తున్ననేపథ్యంలో ప్రాథమిక పాఠశాలకు బీర్వాను అందజేశారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మల్లికార్జున ఆధ్వరయంలో ఉపాధ్యాయులు నాగేంద్రబాబు, మధుకుమార్ మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డిని దుశ్శాలువా కప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానం చేసి ఈయనకు విద్యార్థుల తరుపున కృజ్ఞతలు తెలిపారు.

పకృతి వ్యవసాయంతో మెరుగైన ఆదాయం

మద్దికెర, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; రైతులకు ప్రకృతి వ్యవసాయంతో మెరుగైన ఆదాయం లభిస్తుందని ఏఓ రవి సూచించారు. మండల కేంద్రమైన మద్దికెరలోని 2వ రైతు సేవా కేంద్రంలో మంగళవారంనాడు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రవి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే వివిధ రకాలైన కాషాయాల (నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం), జీవామృతాలు తయారు చేసుకునే విధానం, ఉపయోగించే విధానం, లాభాల గురించి వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారులు హనుమన్న, టి.మల్లేష్, ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌చార్జి భీమరాజు, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి కిందపడి వ్యక్తి మృతి..

కోసిగి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : కోసిగి మండలం తుమ్మిగనూరు గ్రామానికి చెందిన వారం చిన్న ఉసేని(28) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి మంగళవారం విలేకర్లకు తెలిపారు. సోమవారం తుమ్మిగనూరు గ్రామం ఊరి బయట రైచూర్ రెడ్డి పొలం సమీపంలో అకస్మికంగా కుక్క రోడ్డుకు అడ్డంగ రావడంతో దానిని తప్పించబోయి బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో వారం చిన్న ఉసేనికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 అంబులెన్సు ద్వారా ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి వివరించారు. ఈ మేరకు మృతుడి భార్య వారం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున ్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెద్దమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

రుద్రవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరంలో మంగళవారం జరిగిన పెద్దమ్మతల్లి దేవరలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, భర్త భార్గవరాం నాయుడులు పాల్గొన్నారు. వారికి తెదేపా నాయకులు, గ్రామపెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భూమా దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు తెదేపా నాయకులు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. వీరి వెంట తెదేపా మండల నాయకులు ఎల్వి రంగనాయకులు, పోలా గురుమూర్తి, అల్లడి చంద్రశేఖర్ యాదవ్, డి కొట్టాల భూమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, పేరూరు రామనాథ్‌రెడ్డి, పోషల్ మీడియా మండల ఇంచార్జీ మెల్కా గురుప్రసాద్, గాంతి బండల శ్రీను, లక్ష్మీకాంత్‌యాదవ్, యడవల్లి శ్రీనివాస్ యాదవ్, ముత్తలూరు నాగేశ్వర్‌రెడ్డి తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన - ఎమ్మెల్యే

గోనెగండ్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త మదన గోపాల్ కుటుంబాన్ని ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వర రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వం రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గోపాల్ మృతి టీడీపీ పార్టీకి తీరనిలోటు అన్నారు. మదన గోపాల్ లింగందిన్నె గ్రామంలో ఫిల్ అసిస్టెంట్‌గా పనిచేస్తు న్నారుగోపాల్ అకాల మరణంపై ఎమ్మెల్యే తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.పార్టీకి అంకితాభవంతో పనిచేసినందుకు ఆయనపార్థివదేహానికి టీడీపీ జెండాను కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి, అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించారు. పార్టీతరపున అండగాఉంటామని హామీఇచ్చారు.టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బి.చంద్రశేఖర్,మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు,మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లయ్య, రమణ, ఎర్రబాడు మౌలాలీ, సందీప్‌నాయుడు, రాంపురం రఫిక్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 21,ప్రభాతవార్త : వేసవి కాలంలో ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిపి మిద్దె నీలమ్మ, డిడిఓ అన్వరాబేగమ్, ఎంపిడిఓ గోపిక కృష్ణలు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ద ృష్ట్యా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పద్మావతి,ఎంఎస్‌జిఓ మోహన్ నాయక్, ఏఓ మధు సూదనయ్య, సీనియర్ అసిస్టెంట్ మద్దమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

కప్పట్రాళ్లలో కరెంటోళ్ల జనబాట

దేవనకొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; మండల పరిధిలోని కప్పట్రాళ్లగ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వ హించారు. విద్యుత్‌శాఖ ఏఈ రవీంద్ర మాట్లాడుతూ గ్రామంలో డ్యామేజీ ఉన్న స్తంభాలను గుర్తించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్యలను అడిగి తలుసుకున్నారు.విద్యుత్ శాఖ ఎఫ్ఏ రాజు, లైన్‌మెన్ సుంకన్న, జేఎల్ఎంలు నవాబు, ఇలియాస్,రవిమోహన్,రామచంద్ర, దస్తగిరి,పీటీపీ శీను పాల్గొన్నారు.

రీ సర్వేపై గ్రామసభ

దేవనకొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; మే నెల 2వ తేదీ నుంచి చేపట్టబోయే దేవనకొండ గ్రామ రెవెన్యూకు సంబంధించిన భూ రీ సర్వే గురించి దేవనకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రైతులతో గ్రామ సభ నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామసభలో తహసీల్దార్ సుదర్శనం మాట్లాడుతూ దేవనకొండ రెవెన్యూకు సంబంధించి 4360 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఏవైనా ఉంటే రీ సర్వే ద్వారా పరిష్కరించడానికి వీలు ఉంటుందన్నారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ అమీనాబేగం, ఆర్ఐ విజయభాస్కర్, వీఆర్వో రాజన్న, మండల ఇన్‌చార్జి సర్వేయర్ అశ్వత్ పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

హోలహర్వి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చర్చికి కుర్చీలు విరాళం

హోలహర్వి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; మండల పరిధిలోని బాపురం గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు నాగన్నగౌడ్, సుగన్నగౌడ్‌లు చర్చికి చర్చికి 25 కుర్చీలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తిప్పయ్యస్వామి, శివరాజ్‌గౌడ్, సూగన్నగౌడ్, రవి, నాగరాజు, కృష్ణమూర్తి, చంద్ర, రామరాజు, మల్లికార్జున, పార్థన్న, మారేష్ పాల్గొన్నారు.

అటెండర్‌కు రూ.లక్ష ఆర్థిక సాయం

– మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

మంత్రాలయం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; మంత్రాలయం మండల విద్యాధికారి కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న రాజేష్‌కు మండల విద్యాధికారి చేతులమీదుగా మంగళవారం రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. గత కొద్ది రోజులుగా రాజేష్ కుమార్తె, అదేవిధంగా రాజేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న మండలంలోని హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది అందరూ కలిసి రూ.లక్ష జమ చేసి రాజేష్‌కు అందించారు. మానవత్వంతో అటెండర్‌ను ఆదుకున్న ఉపాధ్యాయులను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రామ్మోహన్, విఠోభరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

మద్దికెర, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; మద్దికెర మండలంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వివిధ అంగన్‌వాడీ సెంటర్‌లలో మంగళవారంనాడు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ త్రివేణి గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ సరుకులతో పాటు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని, స్క్రీన్ టైంను తగ్గించాలన్నారు. పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా శంకర జయంతి ఉత్సవం

శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : వైశాఖ శుద్ద పంచమి సందర్భంగా మంగళవారంనాడు ఆదిశంకరుల వారి జయంతి ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ జయంతి ఉత్సవంలో భాగంగా ఫాలధార -పంచధారల వద్ద గల శంకరమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ పూజ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తు ఆలయ అర్చకులు, వేదపండింతులు మహగణపతి పూజను నిర్వహించారు. తరువాత వేదమంత్రాలతో చంద్రమౌళీశ్వరస్వామికి, శారదదేవికి, శంకరుల వారికి విశేష అభిషేకం జరిపించబడింది. శంకరుల వారికి శ్రీశైలమహక్షేత్రానికి చాల దగ్గరి సంబందం ఉంది. కాగా శ్రీశైలంలోని ఫాలధార - పంచధార వద్ద కొంతకాలం తపస్సు చేసి ఇక్కడే తమ శివానందలహరి గ్రంధాన్ని రచించారు. అదే విధంగా శివానందలహరిలో శ్రీశైలక్షేత్రాన్ని, శ్రీభ్రమరాంబా మల్లికార్జునులను ప్రస్తావించడమే కాకుండా, తమ యెగాతారావళి అనే గ్రందంలో శ్రీశైలంలోనే సమాదిని పొందాలని అభిలషించారు. ఈ పూజ కార్య క్రమంలో పర్యవేక్షకులు గంజి రవికుమార్, అర్చకులు, వేదపండింతులు తదితరులు పాల్గోన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

కోసిగి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కోసిగి మండల విద్యాధికారి-1 బాలయ్య గ్రామస్తులకు తెలియజేసారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడి పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.. కోసిగి మండల ఎంఈవో-2 శ్రీనివాసులు, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం పరిమళదేవిలతో కలసి ఎంఈవో1 బాలయ్య బడికి రండి అంటూ విద్యార్థులచే భారీ ర్యాలీని చేపట్టారు.. ఎంఈవో బాలయ్య మాట్లాడుతూ బడి పిలుస్తోంది 2026-27 విద్యా సంవత్సరం (ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్) కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో బడి-ఈడు కలిగిన పిల్లల తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ బడిలో చేర్పించండి-మీ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించండి అని పిలుపునిచ్చారు.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు ఉన్నత విలువలు నేర్పించే ఉపాధ్యాయులు ఉన్నారని, ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలకు తరలి రావాలన్నారు.. సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయుడు రాజమౌళి, పోలీసులు, పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించేలా చూడాలి

దేవనకొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించేలా చూడాలని దేవనకొండ మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి రైతుసేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతుసేవా కేంద్రం సిబ్బందితో ఏఓ సమావేశమై మాట్లాడారు. వేసవి కాలంలో నేలను లోతుగా దున్నుకోవడం వల్ల నేలలో ఉండే చీడపీడల నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. నేల ద్వారా సంక్రమించే కొన్ని రకాల తెగుళ్లను కూడా నివారించుకోవచ్చన్నారు. వేసవికాలంలో వాలుకు అడ్డంగా నేలను దున్నుకోవడం వల్ల అధిక వర్షాలు వచ్చినప్పుడు నేలను కోతకు గురికాకుండా చూసుకోవచ్చన్నారు. అలాగే వర్షపునీరు నేల లోపలకు ఇంకి, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి బెట్ట పరిస్థితుల్లో మొక్కకు అందుబాటులోకి రావడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం పసిఫిక్ మహా సముద్రంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎల్‌నినో ప్రభావం మన రాష్ట్రం, జిల్లాపై కూడా ఉండొచ్చని భారతీయ వాతావరణ పరిశోధనా శాస్త్రవేత్తలు తెలియజేశారన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు చాలా తక్కువగా లేదా ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు బెట్టను తట్టుకుని నిలబడే ఆరుతడి పంటలనే వేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రంగన్న, అబ్దుల్‌సలాం, మల్లికార్జున, రైతుసేవా కేంద్రం సిబ్బంది, డీఎంఎంటీబీ రంగస్వామి, ఎంటీ సుధాకర్ పాల్గొన్నారు.

ఇరిగేషన్ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

మంత్రాలయం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; ఎవరైనా ఇరిగేషన్ భూములు ఆక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని జీఆర్‌పీ (గురు రాఘవేంద్ర ప్రాజెక్టు) డీఈ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న సాగునీటి చెరువు కింద ఆక్రమణకు గురైన ఇరిగేషన్ భూములను పరిశీలించారు. గ్రామానికి చెందిన మొండేల్ల రాముడు భూములు ఆక్రమణకు గురైనట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచ్చుమర్రి గ్రామానికి చెందిన కురువ ఈరన్న అనే వ్యక్తితో పాటు మరి కొంతమంది వ్యక్తులు ఇరిగేషన్ భూములు ఆక్రమించుకున్నట్లు తెలిసిందన్నారు. కావునా ఎంతమంది ఇరిగేషన్ భూములు ఆక్రమించారో నివేదిక తయారు చేసి ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట ఏఈ రాంప్రసాద్ ఉన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించాలి

మంత్రాలయం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త; మండలంలోని చెట్నీహళ్లి గ్రామంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా పొలాల్లో హాల్ఫ్‌మూన్ మోడల్, ప్రీ మాన్ సూన్ డ్రై షోయింగ్ (పీఎండీఎస్) ప్రధాన పంటకు ముందు 25 నుంచి 30 రకాల పంట విత్తనాలు (నవధాన్యాలు) పప్పుజాతి, నూనె జాతి, సుగంధ ద్రవ్యాల జాతి, పచ్చిరొట్టె, గడ్డజాతి, తీగజాతి, ఏకాదల, ద్విదాల విత్తనాలు, అలాగే ఇందులో దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రకాలను కలిపి వెదజల్లడం, లైన్ సోయింగ్ వేసి పంటలను పండించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఏఓ గణేష్, వీఏఏ, వీహెచ్ఏలకు శిక్షణ ఇచ్చారు. హార్టికల్చర్ అధికారిణి అపర్ణ పండ్ల తోటలలో 365 రోజులు ఎలా అధిక పంటలు వేసి పంట దిగుబడులను పెంచుకునేలాగా రైతులు నష్టపోకుండా ఉండేలా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా రిసార్సు సెంటర్ అధికారిణి నాగసరోజ మట్టి నమూనాలు తీసుకునే పద్ధతి గురించి రైతులకు తెలియజేశారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుమలరెడ్డి, వ్యవసాయ సిబ్బంది, డివిజనల్ ఎంటీ లత, యూనిట్ ఇన్‌చార్జి పద్మశ్రీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాలల్గొన్నారు.

రోడ్డు ప్రమదాల నివారణకు రోజు స్టాప్‌వాచ్ అండ్‌గో



నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి : రోడ్డు ప్రమాదాలు నియంత్రించుటకు ప్రతి రోజు జిల్లావ్యాప్తంగా ప్రదాన రహదారుల్లో స్టాప్ వాఇస్ అండ్‌గో కార్యక్రమము నిర్వహించడముతో పాటు వాహనాలను తనిఖీ చేయాలని నంద్యాల జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ అదేశాలు జారీ చేశారు. యస్‌పి అదేశాల మేరకు స్టాప్ వాస్ అండ్‌గో కార్యక్రమము పోలీసు అదికారులు సిబ్బంది సహాయంతో ప్రవేటు వాహనాలు అర్టిసి ట్రావెలింగ్ బస్సుల్లో ముఖ్యంగ ఖరాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ స్టాప్ వాస్ అండ్‌గోకార్యక్రమము చేస్తున్నామని పోలీసు అదికారుల అంటున్నారు. ఈకార్యక్రమమువల్లరోడ్డు ప్రమాదాలు అరికట్టెందుకు మయరియు సరైన భద్రతా చర్యలు జాంగ్రత్తలు పాటించాలని బస్సులలో తనికీ నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నంద్యాల పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు జిల్లా వ్యాప్తంగా రాత్రొ పూట తిరిగే వాహనాలరను అపి స్టాప్ వాస్ అండ్‌గో నిర్వహిస్తుండటముతో ప్రజల్లో మంచి నుండి స్పందన కలుగుతుంది. జిల్లాలోనికడప నుండి నందనఖయత హైవే కర్నూలు,. నుండి విజయవాడ వెళ్లెవాహనాలు నంద్యాల కర్నూలు యన్‌హెచ్ 44 హైవే కర్నూలు బెంగుళ్లూరు వైపు వాహనాలుమరియు. జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో ఈ స్టాప్ వాస్ అండ్‌గో కార్యక్రమము అనునిత్యము నిర్వహించడము ప్రజలనుండి హర్షద్వానాలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే తనికీలో బాగంగా దృవపత్రాలు డ్రైవరుల లైసన్సుల వటంఇ భద్రతా ప్రమానాలు సక్రమంగా ఉన్నామయో లేదో పరిశీలించుటకు ఈస్టాప్ వాస్ అండ్‌గో ఉపయోగపడుతుందని పోలీసులు అంటున్నారు.

పెద్దమ్మ దేవరలో పాల్గొన్న ఇరిగెల సూర్యనారాయణరెడ్డి

రుద్రవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరంలో అత్యంత వైభవంగా నిర్వహించిన పెద్దమ్మతల్లి దేవరకు ఆళ్లగడ్డ జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని మండల జనసేన నాయకుడు నాగలింగమయ్య గౌడ్ పిలుపుమేరకు ఆయన నివాసానికి వెళ్లి విందును ఆరగించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు ఇరిగెల సుధాకర్‌రెడ్డి, బన్నీ (అలియాస్ చెన్నాయుడు) ఎద్దుల చంటి ఓబయ్య, జనార్ధన్ తదిరులు పాల్గొన్నారు.

మనమిత్రయాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనమిత్ర వాట్సాప్‌యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మేరీ తెలిపారు. ఆమె మంగళవారం మండల పరిధిలోని కొక్కెరంచ, దుద్యాల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మనమిత్ర యాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు నేరుగా వారి చరవాణిలో అందించడానికి ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్నవాట్సాప్ యాప్ అన్నారు. ఈసేవలను సులభంగా, నేరుగా ప్రజలకు చేరవేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

04 page 22_04 page 22.qxd 21-04-2026 PM 10:33 Page 1

జొన్నగిరి గోల్డ్ మైన్స్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

తుగ్గలి,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:

మండల పరిదిలోని జొన్నగిరి గోల్డ్ మైన్స్‌కు సంభంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలంలోని జియో మైసూర్ సర్వీసు (ఇండియా)ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జొన్నగిరి గోల్డ్ మైన్స్‌ను కలెక్టర్ సంధర్శించారు. ప్లాంట్ పనితీరుపై కలెక్టర్ ప్లాంట్‌లోని ప్రతి విభాగాన్ని స్వయంగా పరిశీలించారు. బంగారు ఉత్పత్తి ప్రక్రియలో మొదటి దశ నుండి తుది దశ వరకు అనుసరిస్తున్న సాంకేతిక పద్ధతులను సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ మొత్తం కలియ తిరిగి పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం పరిశ్రమల శాఖ ఏపీఐఐసి అధికారులతో, సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి

చేయాలని ఇన్‌చార్జ్ ఆర్డీఓ మధుసూధన్‌రెడ్డి, తుగ్గలి తహసిల్దార్ రవి లను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించి ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ డిప్యూటి కలెక్టర్ జవహర్, మండల సర్వేయర్ సుధాకర్, గోల్డ్‌మైన్స్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

– పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య

హాలహర్వి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గూళ్యం గ్రామంలో మహిళలపై నేరాలు మరియు మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి చైతన్యవంతులు కావాలని సూచించారు. ప్రభుత్వం మహిళల భద్రత కోసం శక్తియాప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మహిళ శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఎవరైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, మాట్లాడిన వెంటనే శక్తి యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేసి ఆడ పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. ఆడ పిల్లలకు చిన్న వయస్సుల్లోనే పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే ఆడపిల్లలను బడికి పంపించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళలు చైతన్యవంతులు అయినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు, హోళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్, చిప్పగిరి ఎస్ఐ నరసింహులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్య, చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, గ్రామపెద్దలు యల్లప్ప, లింగమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

నగరసేవల నుంచి కీలకస్థానానికి బదిలీ

– మున్సిపల్ కమిషనర్ పి విశ్వనాథ్‌కు కీలక పోస్టింగ్

– ఏపీఐఐసీలో ఈడిగా నియామకం

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

కర్నూలు నగరసేవలకు స్వస్థిపలికిన మున్సిపల్ కమిషనర్ పి విశ్వనాథ్‌ను రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన పరిశ్రమల శాఖలో ముఖ్యమైన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ)లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమిస్తు మంగళవారం ప్రభుత్వం జీవో 446 జారీచేసింది. రాష్ట్రస్థాయిలో రెండే పోస్టులుండగా ఒక్కటైనా ఈ బాధ్యతను పి విశ్వనాథ్ చెపట్టనున్నారు. పరిశ్రమల అభివృద్ధి పర్యవేక్షణ, భూముల కేటాయింపు పెట్టుబడుల ఆకర్షణ, ప్రాజెక్టుల అమలు, రెవిన్యూ లీగల్ వ్యవహారాల నిర్వహణతో పాటు ప్రభుత్వ విధనాల అమలులో కీలకపాత్ర పోషించనున్నారు.

ఆస్తిపన్ను రాయితీలకు విశేష స్పందన

నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః

ఆస్తిపన్ను చెల్లింపులపై ప్రభుత్వం కల్పించిన రాయితీలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి సంబంధించిన పన్నులను ఏకమొత్తంలో చెల్లించేవారికి 5శాతం రాయితీ లభించడం వల్ల పన్నుచెల్లింపులో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందని వివరించారు. ఇప్పటి వరకు ఆర్థికసంవత్సరానికి సంబంధించి సుమారు రూ.13 కోట్ల వరకు వసూళ్ళు నమోదు అయినట్లు తెలిపారు. ప్రతిపన్నుచెల్లింపుదారు ముందుకు వచ్చి తమ బకాయిలను ఈనెల 30లోపు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ నూతన, పాత కార్యాలయాలతో పాటు దండిగేరి, పెద్దపడకాప 20,21వ సచివాలయాల్లో బి క్యాంపు ఆరోరనగర్, రాజీవ్ గృహకల్ప 92,93 సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయి. సెలవుదినాలతో సహా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చెల్లించే అవకాశం ఉంది.

గ్రామ సంఘం అసిస్టెంట్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

కల్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గ్రామ సంఘం అసిస్టెంట్లకు ప్రభుత్వం డిఆర్డిఏ వెలుగు కార్యక్రమం కింద వీవోఏలకు వివిధ రకాల ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా సేవలను అందించేందుకు మంచి నాణ్యత కలిగిన సామ్‌సంగ్ 5జీ మొబైల్స్‌ను అందించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల పొదుపు సంఘాలకు సంబంధించిన రుణాల వివరాలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయడం, అలాగే శ్రీనిధి, ఉన్నతి వంటి రుణాలను యాప్‌ల ద్వారా సులభంగా అందించేందుకు ఈ సాంకేతిక సదుపాయాలు ఉపయోగపడతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు టెక్నాలజీ మరియు డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీఎన్ఎస్ రెడ్డి, అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ రామాంజనేయులు, కల్లూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ శేఖర్, మండల నాయకులు మాదేశ్, ఏపిఎం భోగా పుష్పవతి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

సమస్యల సాధన కోసం టీచర్లు కలెక్టరేట్ వద్ద మహాదర్నా

నంద్యాల ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి :

దీర్ఘకాలిక సమస్యల సాధన పరిస్కారము కోసం పిఆర్‌టియు నంద్యాల కలెక్టరేట్‌వద్ద మహాదర్నా కార్యక్రమము చేపట్టారు. మంగళవారమ ఉదయం టీచర్స్ యూనియర్ ఏపి సంఘం పిలపు మేరకు నంద్యాల కలెక్టరు కార్యాలయం వద్ద పిఆర్టఇయు నంద్యాల జిల్లా అధ్యక్షలు యన్‌వి.బాస్కరరెడ్డి కార్యదర్శి సయ్యద్‌చాంద్ భాష అధ్వర్యంలో మమా దర్నా చేపట్టారు..అదికారములోకి వచ్చాక ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్‌సి ,ఐఆర్ పెండింగు డిఎలు వటంఇ అంశాలపై హామీ ఇచ్చిన ఇంతవరకు నేరవేర్చక పోవడముతో శోచనీయము అని వెంటనే ఐపిఆర్‌సి కమీషన్ ఏర్పాటు చేసి 30శాతము చెల్లిస్తూ పెండింగు డిఎలు విడుదల చేయాలని కోరారు.

విఓఎలకు స్మార్ట్ ఫోన్‌లు

: స్వయం సహాయక సంఘాల సేవలకు సాంకేతికబలం

: జిల్లాలో 1086 మంది లబ్ధిరులకు 5జిపోనులు

నంద్యాల ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి :

నజుగ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతము నిర్వహించే ందుకు విలేజ్ అర్గనైజేషన్ అసిస్టెంట్స్ కు స్మార్టు పోన్‌లు పంపినీ చేసినట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. మంగళవారము కలెక్టరు చాంబరులో విఒఎలకు స్మార్టుపోన్‌లు పంపిణీ చేశారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలోన సాంకేతిక సహకారాన్నిఇ బలోపేతము చేసే దిశగా నంద్యాల జిల్లాఒ విలేజ్ అర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు స్మార్టు పోన్‌లు పంపినీ చేసినట్లు తెలిపారు. స్వయంసహాయక సంఘాల కార్యకలాపాలను మరివంత సమర్థవంతముగా నిర్వమించేందుకు ఈస్మార్ట్ పోన్‌లు కీల్కంగద ఉపయోగపడతాయని అమె చెప్పారు. జిల్లాలో మొత్తం1086మంది విఒఎలకు రాష్ట్ర ప్రభుత్వం అద్వర్యంలో అత్యాదునిక 5జి సదుపాయం కలిగిన స్మార్ట్‌పోన్‌లు పంపిణీ చేయడము జరుగుతోందని కలెక్టరు తెలిపారు.ఈకార్యక్రరమాము నియోజక వర్గాలవారిగా ప్రజా ప్రతినిదులు సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈస్మార్ట్ పోన్‌లు గ్రామీన మహిళా సంఘాల అబివృద్దికి కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. సంఘాల అర్థిక లావాదేవీలను అన్‌లైన్ నమోదు చేయడము సులబతరము అవుతుందని ముఖ్యంగా మొబైల్ బుక్‌కిపింగ్ నిర్వహణకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.అలాగే మన డబ్బులు, మనలెక్కలు వంటి అర్థిక నిర్వహణలో పారదర్శకత పెంపొందించేందుకు ఈ పరికరాలు ఉపయుక్తమవుతాయని చెప్పారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగవంతముగా గ్రామీణ ప్రజలకు చేరవేయడములో కూడా ఈస్మార్ట్‌పోన్‌లు కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టరు స్పష్టము చేశారు. గ్రామీణాబివృద్ధి లక్ష్యాలను సాదించడముతో సాంకేతిక త వినియోగం మరింత విస్తరించాలని విఒఎయస్ఈ నదుపాయాన్నిఇ సమర్థవపంతముగ వినియోగంచి సంఘాల పురోగతికి కృషి చేయాలని కలెక్టరు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శ్రీదరరెడ్డి పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి అండగా.. హెల్పింగ్ హ్యాండ్‌సోసైటీ

నంద్యాల, ఏప్రిల్ 21,ప్రభాతవార్త ప్రతినిధి:

నంద్యాల జిల్లాకు చెందిని హోంగార్డు కుమారుడి వైద్యఖర్చు లనిమిత్తహెల్పింగ్ హ్యాండ్ సోసైటీ మానవత్వాని చాటుకుంది. పూర్తి వివరాలలోక4 వెళ్లితే నంద్యాల అగ్నిపమాసక కేంరదమేలో హోంగార్డుగా పని చేస్తున్న నాగేంద్రుడు కుమారుడు ఉమేష్ గత కొంత కాలంగా గుండెకు సంబందించిన సమస్యతో బాదడపతున్నాడు. బాలుడికి పేస్ మేకరు అమర్చాలని అందుకు సుమారు రూ 300000వరకు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబం కావడముతో అంత పెద్ద మోత్తాన్నిభరించే శక్తి లేకనాగేంద్రుడు అందోళన చెందుతుండగా హెల్పింగ్ హ్యాండ్‌సొసెటీ అద్యక్షులు సద్దల చంద్రశేఖరరెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ క్రమములో యస్‌డిఆర్ అకాంక్షకాలేజి యాజమాన్యాల సహకారముతో నిదులుసేకరించి బాలుడి వైద్యాదనికి అవసరమైన అర్థిక సహాయాన్నిఇ అంద జేశారు. ఈనిదులు నంద్యాల జిల్లా యస్‌పి సునీల్ షేరాన్‌కు అందించగా అయన హోంగార్డు కుటుంబానికి అందించారు.అవత్యాలంలో తమ కుటుంబాన్ని అదుకున్న సొసైటీకి విద్యా సంస్థల నిర్వాహకులు బాదితుడుఇ కృతజ్ఞతలు చెప్పారు.

బి. సి. గళం ఛలో అనంతపురం పోస్టర్ ఆవిష్కరణ

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో బి. సి. గళం ఛలో అనంతపురం పోస్టర్ ను వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వైస్సార్సీపీ జిల్లా బి. సి. విభాగ అధ్యక్షుడు రాఘవేంద్ర నాయుడు మరియు వైస్సార్సీపీ పార్టీ బి. సి. నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 2 సంవత్సరాలు కావొస్తున్న బి సి లకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా టీడీపీ బి సి ల పార్టీ అని చెప్పుకుంటూ బి సి లను మోసం చేస్తున్న ప్రభుత్వానికి నిరసనగా అనంతపురం లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బి సి లందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సి నాయకులు నగర పార్టీ బి సి అధ్యక్షుడు బబ్లు, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ సుభాష్ చంద్రబోస్, గడ్డం రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, లాజర్, ఎస్టీ రవి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గొల్ల మధు శేఖర్, రాష్ట్ర విద్యార్థి విభాగ అధికార ప్రతినిధి కటికే గౌతమ్, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ యాదవ్, ఎస్టీ బాబు, శంకర్, సిరాజ్ పూర్ణ, లక్ష్మణ్,నరేంద్ర, పార్టీ బి సి నాయకులు పాల్గొన్నారు

అంత్యక్రియలు ఎలా నిర్వహించారని పోలీసులను నిలదీసిన బంధువులు

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

కర్నూలులో టు టౌన్ పోలీసుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. ఆత్మకూరు మండలం వడ్ల రామాపురానికి చెందిన సుగులూరి శేఖర్ (47) వారం రోజుల క్రితం ఆసుపత్రి నుంచి వెళ్లిపోయాడు. అదే రోజు ఆయన భార్య, బంధువులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు నమోదు చేశారు. ఇదిలా ఉండగా, వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తిగా భావించి ఒక మృతదేహానికి పోలీసులు అంత్యక్రియలు నిర్వహించిన విషయం బయటపడింది. అన్ని కోణాల్లో విచారణ చేయకుండా అంత్యక్రియలు ఎలా నిర్వహించారని మృతుడి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శేఖర్ బంధువులు టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులను నిలదీశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. శేఖర్ భార్య కంప్లైంట్ ఆధారంగా వెలుగులోకి ఈ విషయంపై ప్రజలు ఆశ్చర్యపోయారు

అటుగా వెళ్లాలంటే ముక్కున వెళ్లేసుకోవాల్సిందే..!

: దుర్గంధం వెదజల్లుతున్న చిప్పగిరి ఎస్సీ కాలనీ కి వెళ్లే దారి ..

: పేరుకే స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రనా..? అంటున్న కాలనీ వాసులు

చిప్పగిరి,ఏప్రిల్ 21, ప్రభాతవార్త :

మండల కేంద్రం చిప్పగిరిలో ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో సుంకులమ్మ అవ్వ దేవాలయం ముందు వెళ్తున్న డ్రైనేజీ కాలువలో మురికి నీళ్లు పేరుకుపోయి చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుంది.అటుగా వెళ్లే కాలనీవాసులు తో పాటు దేవాలయముకు వచ్చే భక్తులు దుర్వాసన భరించలేక ముక్కున వెళ్లేసుకోని దుస్థితి ఏర్పడింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని ఆయా గృహాలలోనే మూత్రశాలలు,బహిర్భూమి మురికి నీరు తదితరవి ఈ డ్రైనేజీ కాలువ గుండా వదులుతుండడంతో డ్రైనేజీ కాలువ సరిగ్గా లేక మురుగనీరు ముందుకు వెళ్లలేక ఆగిపోతుండడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని, పలుసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో గ్రీన్ ఆంధ్రప్రదేశ్గా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా కృషి చేస్తుంటే స్థానిక అధికారుల నిర్లక్ష్య కారణంగా కార్యక్రమం ఇలా అర్ధరాంతరంగా నిలిచిపోతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లి మరమ్మత్ పనులు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో బైకిస్టు కుటుంబానికి గాయాలు..

: ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో,నలుగురికి గాయాలు..

వెల్దుర్తి, ఏప్రిల్ 21,ప్రభాతవార్త :

వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరుకులపాడు గ్రామ సమీపంలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో కొసన పల్లికి చెందిన ద్విచక్ర వాహన దారుడు కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. చెరుకులపాడు పంచాయతీ ముసల పల్లి గ్రామానికి చెందిన మహబూబ్బాషా తన భార్య పిల్లలతో కలిసి ద్విచక్రవాహనంపై వెల్దుర్తి కి సొంత పనుల నిమిత్తం వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా క్రిష్ణగిరి నుంచి వెల్దుర్తికి వస్తున్న ఆటో ఢీ కొట్టింది. దీంతో భార్యాభర్తలైన మహబూబ్ బాషా షహనాజ్ తో పాటు వారి పిల్లలు మహమ్మద్ రఫీ, ఆయేషాలకు సైతం తీవ్ర రక్త గాయాలయ్యాయి. కాళ్లు చేతులు విరిగిన విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరిని వెల్దుర్తి సిహెచ్ లో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్ఐ నరేష్ విచారణ చేపట్టారు.

కేఎంసీలో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

కర్నూల్ హాస్పిటల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

కర్నూలు మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో రూ.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఈడి యంఇ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనులను ఏపీఎంఐడిసి ద్వారా చేపట్టినట్లు వెల్లడించారు. ప్రధానంగా ఎలక్ట్రిఫికేషన్ పనులపై దృష్టి సారించినట్లు ఆమె చెప్పారు. క్లినికల్ ఫ్యాకల్టీ గదులు, నాన్‌క్లినికల్ విభాగాల్లో లైట్లు, ఫ్యాన్స్ ఏర్పాటు చేయడంతో పాటు లెక్చర్ గ్యాలరీల్లో అవసరమైన చోట్ల ఏసీలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా కాలేజీలో ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అవసరమైన తప్పనిసరి పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పనులతో విద్యార్థులు, సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పదవికి న్యాయం చేయలేను..

: వైయస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి..

ఆదోని ఏప్రిల్ 21ప్రభాతవార్త :

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తనకు వైయస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శిగా నియమించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అయితే ఆరోగ్యా రిత్యా, వయస్సు రిత్యా మీరు ఇచ్చిన పదవికి న్యాయం చేయలేనని భావిస్తున్నానని తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ మాజీ వైస్ చైర్మన్ , తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు దారుల కర్ణాటక ఆంధ్ర రైతు సంఘం నాయకులు , వైయస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తపేట రామిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఈ మేరకు ఆదోని లో ఒక ప్రకటనలో తెలిపారు .అందువల్ల ఈ స్థానంలో ఈ పదవికి న్యాయం చేస్తారని మీరు భావిస్తున్న వేరొకరు ఎవరికైనా ఈ పదవిని కట్టబెట్టాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్రస్థాయిలో పదవి ఇచ్చినా వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మరియు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కి కృతజ్ఞతలు తెలియజేసారు . తాను కేవలం వయసు రీత్యా , ఆరోగ్య రీత్యా మాత్రమే పదవికి న్యాయం చేయలేనన్న భావనతోనే ఆసక్తి చూపడం లేదని అందువల్ల ఈ విషయంపై ఎలాంటి అపోహలకు పార్టీ అధిష్టానం , కర్నూలు జిల్లా ఆలూరు, ఆదోని , ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు ,నాయకులు వెళ్ళవద్దని కోరారు.

డయాసిస్ స్థలంపై కబ్జా ఆరోపణలు

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

నందికొట్కూరు రోడ్ లోని వెంకయ్య పల్లె దగ్గర డయాసిస్ సాంఘిక సేవా సంస్థకు చెందిన క్రిస్టియన్ స్థలాన్ని టూ టౌన్ సీఐ దౌర్జన్యంగా కబ్జా చేశారంటూ ఆ సంస్థకు చెందిన క్రైస్తవులు, ఫాదర్లు తీవ్ర ఆందోళన దిగారు. ఈ సందర్భంగా జెసిబితో స్థలాన్ని క్లీన్ చేసే క్రమంలో పాస్టర్లు ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను కాపాడవలసిన పోలీసు అధికారులు స్వయంగా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే సామాన్యులకు న్యాయం ఎక్కడ దొరుకుతుందంటూ వారు ప్రశ్నించారు. టూటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులకే అక్రమాలకు పాల్పడుతూ, డయాసిస్‌కు చెందిన సుమారు 40 సెంట్ల స్థలంలో జెసిబి సహాయంతో గోడను కూల్చివేసి కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారని సంస్థ సీనియర్ ఫాదర్ ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. ఈ చర్యల్లో సీఐ శ్రీధర్‌తో పాటు ఆయన బంధువులు కూడా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమ స్థలాన్ని రక్షించాలని డయాసిస్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఫాదర్లు డేవిడ్ అర్లప్ప, చిన్నప్పరెడ్డి, తోట జోసఫ్ తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.